**బ్రెజిల్ అధ్యక్షుడి నుండి టెలిఫోన్ కాల్ అందుకున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (ఆగస్ట్ 07, 2025)**

ఆగస్ట్ 08, 2025

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు (ఆగస్టు 07, 2025) బ్రెజిల్ అధ్యక్షుడు, గౌరవనీయులైన శ్రీ లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా నుండి టెలిఫోన్ కాల్ అందుకున్నారు.

ప్రధాన మంత్రి గత నెలలో నిర్వహించిన బ్రెజిల్ పర్యటనలో భాగంగా వాణిజ్య, సాంకేతికత, ఇంధన, రక్షణ, వ్యవసాయం, ఆరోగ్యం మరియు ప్రజల మధ్య పరస్పర సంబంధాలలో సహకారాన్ని బలోపేతం చేయడానికి ఏర్పరచిన ప్రణాళిక పై ఇరువురు నాయకులు అంగీకరించడం గురించి ప్రధాన మంత్రి జ్ఞాపకం చేసుకున్నారు.

ఈ చర్చల ఆధారంగా, భారతదేశం-బ్రెజిల్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొత్త శిఖరాలకు చేర్చడం కొరకు వారు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన వివిధ ప్రాంతీయ, ప్రపంచ సమస్యల పై ఇరువురు నేతలు అభిప్రాయాలను పంచుకున్నారు.

ఇరువురు నాయకులు సన్నిహితంగా ఉండాలని అంగీకరించారు.

న్యూ ఢిల్లీ

ఆగస్ట్ 07, 2025